# ఎవరికి వారే

డియర్

శ్రీయుతమూర్తి అని ఒకప్పుడు సంబోధించాను.మరొక్కప్పుడు 'డియర' అన్నాను. మనమధ్య సాన్నిహిత్యం పెరిగాక 'డియరెస్ట్' అన్నాను. మనం ఒకటైపోయి కొన్నేళ్లు గడిచేసరికి 'నీవే నేను', 'నేనే నీవు'గా అనుకుంటున్న రోజుల్లో 'రాజా' అని పిలిచేదాన్ని కానీ ఇప్పుడు నిన్ను ఏమని పిలవాలి? నీకు వ్రాసే జాబుల్లో నిన్నెలా సంబోధించాలి? నీ పేరుతలచినా చాలు మదిలో పొంగు శతకోటి యమునా తరంగాలు అనుకున్న రోజులున్నాయి. ఇప్పుడు నీ పేరు గుర్తుకొస్తేనే వళ్లంతా కంపరం. శరీరం నిండా గొంగళిపురుగు పాకినట్టు అవుతుంది. ఈ జాబు నీకు రాయాలనికూడా లేదు. కానీ నువ్వేదో కోర్టులనీ, వైవాహిక సంబంధాల పునరుద్ధరణ అనీ అంటున్నావనీ మీ అడ్వకేట్ మా లాయరుతో అన్నాడని తెలిశాక నాలుగు మాటలు వ్రాయాలనిపించింది. అందుకే వ్రాస్తున్నాను.

అప్పుడు నాకు తెలిసేది కాదు. తెలిసింది కాదు. కానీ ఇప్పుడిప్పుడే నేను నాలోకం నుంచి బయట పడి లోకంలోకి తొంగిచూస్తూ వుంటే నీలాంటి మానవ మృగాలు ఎన్నో కనిపిస్తున్నాయి. హిందూ దాంపత్యధర్మం పేరిట పెళ్లి పేరిట సంప్రదాయం పేరిట నీలాంటివాళ్లు స్త్రీలను ఎలా దోచుకుంటు న్నారో దగా చేస్తున్నారో. నిలువునా ముంచేస్తున్నారో కళ్లారా చూస్తున్నాను. మీకు ఆడదంటే ఒక భోగ వస్తువు. ఒక అవసరం. ఫ్రిజ్, కలర్ టి.వి., ఏ.సి. మిషన్, డబల్‌కాట్ వరసలో ఇంట్లో ఒక స్త్రీ మీ స్టేటస్‌కి గుర్తు. అంతే! ఆమె శరీరాన్ని మాత్రమే చూసి మీకు ఆమె అంతరంగంలోకి తొంగిచూడలేని మీకు ఆడది ఒక ఆటబొమ్మ ఆడినన్నాళ్లూ ఆడుకుని అటకెక్కించడమో లేదా పాతసామాన్ల బుట్టలో వెయ్యడమో లేదా డస్ట్‌బిన్ పాలు చెయ్యడమో ఇదే మీకు తెలిసింది. కానీ స్త్రీ ఒక మాతృమూర్తి అనీ గృహిణి గృహంలో ఒక దీపం అనీ ఆమె ఇంట్లో ఒక దేవత అనీ మీకు ఏనాటికీ తెలిసిరాదు. గాడిదకేం తెలుసు గంధపు చెక్క వాసన. శ్మశానంలోని బూడిదలో దొర్లే ఆ గాడిదకి అదే పరమానందం. మీకూ 'అంతే కాని నాకు నాకేంటి మా స్త్రీ లోకానికే అర్థంకానిది ఒకటుంది! పక్కన ఎందరు దగాపడిపోతున్నా అది మాదాకా వచ్చేదాకా మాకు అంటదులే అన్న ధైర్యం.... మాకలా కాదులే అనే అంధవిశ్వాసం. మా కథవేరు అనే ఆత్మవిశ్వాసం. తీరా ఆకులు కాలాక చేతులు పట్టుకున్నట్టుగా....జనారణ్యంలో నాలుగు రోడ్ల కూడలిలో పథవిహీనంగా నిలబడి నప్పుడు అన్నీ గుర్తొస్తాయి...అది అప్పుడు వయస్సు తెచ్చే మత్తా? అలవాటులేని మీ మాటలు విన్న మైకమా...ఏ విషయంలో నివ్వెలా ప్రవర్తించావో గుర్తుచేయనా? అనాడు....

* * * * * *

'నమస్కారం'!

బస్టాండులో నిలబడ్డ దేవి ఆ మాటలు విని చప్పున తిరిగి చూసింది. ఎవరో యువకుడు! మృదుమధురంగా నవ్వుతున్నాడు. నవ్వు పెదాలపై కన్పిస్తుందంటారు. అతడి కళ్లల్లో నవ్వు ప్రతిఫలి స్తోంది...ఎవరు?

'నమస్కారం!' నేనే మిమ్మల్ని పలకరించాను. నా పేరు హరీష్...స్టేట్‌బ్యాంక్‌లో ఆఫీసర్ని. మిమ్మల్ని లిటరరీ అసోసియేషన్ మీటింగ్‌లో నిన్న చూశాను. మీ కవిత విన్నాను. కవిత్వంలో భావం కంటే మీరు చదివిన తీరు మరింత భావస్ఫోరకంగా వుంది. అక్షరాలకు ఆకృతి ఇచ్చారు. ఆపై దానికి మీ పఠనంతో ప్రాణం పోశారు!

తొలి పరిచయంలోనే పఠకంత గ్రంథం మాట్లా డుతోన్న అతన్ని చూసి కొంత ఆశ్చర్యపోయింది దేవి. కవి సమ్మేళనాలు తనకు కొత్తకాదు. ఇంటర్ చదివేప్పుడు నుంచి అలవాటే! అందులో శ్రోతల పొగడ్తలు పాతవే పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి లెక్చరర్‌గా చేరిన యీ నాటివరకు కొన్ని వందల మంది అలా పొగిడి వుంటారు. అందుకే నిర్లిప్తంగా అందామె.

'థాంక్స్'

'నిన్నటి కవిసమ్మేళనంలో మీరు లేకపోయివుంటే ఆ సభ నీరసంగా వుండేది మేడం'....

'దేవి...సరితాదేవి'...అంది పొడిగా

'మీరు భలేవారండీ! మీ పేరు వూరు చిరు నామా తెలుసుకోకుండానే మిమ్మల్ని అభినందించా ననుకున్నారా? లేకపోతే రోడ్‌సైడ్ రోమియోలాగా మిమ్మల్ని పలుకరించే సాకు కోసం షోకుకోసం అభినందించాననుకున్నారా! ఊహూ మీ అక్షరాలు దయాపారావతాలు...వెన్నెల్లో ఆడుకునే కన్నెపిల్లలు. చల్లగాలికి తలూపే మల్లె మొగ్గలు.. .'కొంత ఉద్వేగంతో అన్నాడు.

'నో...నో...అలా కాదు...ఏదో...' తడబడింది సరితాదేవి

'మీలా పదప్రయోగం చేసేవారు అరుదు...కృ ష్ణశాస్త్రిగారి తర్వాత అలా పదాలపై పట్టున్న రచయిత్రి–కవయిత్రి మీరే....'

ఆ ప్రశంసకి ఆమె క్షణం దిగ్భ్రాంతి చెందింది... ఎక్కడి కృష్ణశాస్త్రి గారు! ఎక్కడితను!!

ఆమె ఊహని పట్టేసినట్టుగా అన్నాడు. 'మీ

– యామినీ సరస్వతి

**ఈవారంకథ**



మనస్సు నాకు తెలిసిపోతోంది. భావకవితా చక్రవర్తిగా మళ్లీ పుట్టిన షెల్లీతో మిమ్మల్ని పోల్చడమా అని కదూ మీ ఆశ్చర్యం! చూడండి దేవీ! నిజం ఎప్పుడూ అబద్ధం కన్నా ఆశ్చర్యకరంగా వుంటుంది!'

'అబ్బే....అదికాదు...'

'సరితాదేవి గారూ...మీ కవితలు నేను చదువుతూ వుంటాను. అన్నీ నాకు కంఠతా వస్తాయి. అచ్చైన మీ ప్రతి అక్షరం యిదిగో యిక్కడ గుండెల్లో ముద్రణయిపోయింది' అన్నాడు హరీష్



చికాకు

సుస్మితాసేన్ నటించిన జోర్ సినిమా ఫ్లాపవ్వడంతో ఆమె మీద జనం తెగ జోకులు వేస్తున్నారు. హీరో సన్నీడియోల్‌కు ఎంతసేపూ డాన్స్ మీదే దృష్టి తనకు డాన్స్‌రాదు అన్న విమర్శకు సమాధానం చెప్పాలన్న ధ్యేయంతో సినిమా గురించి పట్టించుకోకుండా గంతులేయడమే సరి పోయింది. అయితే ఎట్టకేలకు డాన్స్ బాగానే చేయడం నేర్చుకున్నాడు అనే బిరుదు పొందా డు.

ఆమె ఆశ్చర్యపోయింది. (థాంక్స్!) అంది పొడిగా

'చల్లని వెన్నెల కాసే చందమామను పొగిడితే ఆయన థాంక్స్ అనదు. అందంగా విరిసిన హరివిల్లు మన మాటలకి థాంక్స్ చెప్పదు. అలాగే మలయ మారుతమూ థాంక్స్ అనదు. గులాబీ, మల్లేపూవు, హిమాలయాలు, తిరుమలలు శ్రీనివాసమూర్తి....' అతని మాటలు ఆమెని అలరించాయి.

* * * * * *

అదిగో అలా అయ్యింది మన పరిచయం.

అది ప్రశంసలతో ప్రారంభమై అభినందనలతో వృద్ధిచెంది ఆత్మీయతగా మారి ఆపై అనురాగమై రాగమై ఆపై పెళ్లికి దారితీసింది.

ఒక భక్తుడు దేవతను అంతకంటే ఆరాధించ లేడు. ఒక చిత్రకారుడు ఊహ ఊర్వశిని అంతకన్నా గొప్పగా చిత్రించలేడు. కాళిదాసుకన్నా శకుంతలను అద్భుతంగా మరెవ్వరు తీర్చిదిద్దగలరు?

నీ మాటలు నమ్మాను. నీవు ప్రదర్శించిన సంస్కారాన్ని నమ్మను. ఏడాదిన్నరపాటు నీవు నాతో అడుగులో అడుగువేసి నడిచినా సినిమాలకి, షికార్లకి, విందులకు, వినోదాలకు, కవిసమ్మేళనాలకు తోడుగా వచ్చినా ఏనాడూ అడుగుదాటని నీ ప్రవర్తనని నమ్మాను. నీకూ నాకూ కూడా ఒకేసారి పెళ్లి సంబంధాలు వచ్చాయి. అప్పుడు నువ్వన్న మాటలు నన్ను నీవైపు మొగ్గేలా చూశాయి. తలొగ్గేలా చేశాయి. గుర్తుందా హరీష్ ఆనాటి సంఘటన... .....

* * * * * *

"సరితాదేవీ! మనిషికి మనిషి తోడు అవసరం. అది మగవాడికి స్త్రీ, స్త్రీకి మగవాడు అనండి మరేమయినా అనండి. జీవితమనే బాటలో వంటరిగా పయనించడం దుర్భరం. దుస్సాహసం! వయస్సు సంపాదనా. వున్నన్నినాళ్లూ తల్లిదండ్రులు వున్నన్నినాళ్లూ ఒంటరిపోరాటం బాగానే అన్పిస్తుంది. ఆ తర్వాతనే మనస్సు తోడు కోరుతుంది. అప్పుడు ప్రయత్నించలేం కదా! అదే అవసరంగా వివాహంగా పుట్టుకొచ్చింది. జీవితాంతం కలసి నడవవలసిన వాళ్లు ఎన్నుకోవడంలో తమ తమ అభిరుచులకు తగ్గట్టు ఎన్నుకోవడం ధర్మమే కదా!

అందుకే తొలినాళ్లలో స్వయంవరం వుండేదను కుంటాను. స్త్రీ తనకు నచ్చినవాడిని ఎన్నుకునే హక్కుండేది. విద్యార్హతలు ఆర్థిక స్తోమతలో అధికారాలు అన్నీ వున్నవాడినే వరించేది యువతి. ఏ అంతస్తుకు తగ్గట్టు ఆ అంతస్తు. మన జీవన విధానం అప్పుడు బాగుండేది. పరసంస్కృతి ప్రభావం మనపై పడ్డాక వరవిక్రయం వచ్చింది. ఒకప్పుడు శుల్కం ఇచ్చి స్త్రీని గౌరవంగా ఇంటికి తెచ్చుకున్న మగవాడు ఇప్పుడు స్త్రీతోపాటు స్త్రీ ధనాన్ని ఆశిస్తున్నాడు. ఇది అమానుషం. చదువు సంస్కారం వున్న మనలాటివాళ్లు కూడా లోకం నడిచిన బాటలోనే నడుస్తున్నారు. అది అన్యాయం కాదూ?

ఇంతకూ నా మనవి ఏమంటే నాకు సంబంధాలు వస్తున్నాయి. మీకూ సంబంధాలు చూస్తున్నారు. పెళ్లిచూపుల పేరుతో జాతకాల పేరుతో ఇచ్చి పుచ్చుకోవడాల పేరుతో ఎన్నెన్నో పరిశీలిస్తున్నారు మా వాళ్లు-మీ వాళ్లు అంతే అనుకుంటాను. ఇన్నాళ్లు మన పరిశీలనలో మనం ఒకరికొకరం తగినవారమని నాకు అనిపిస్తోంది. మీకూ అనిపిస్తే ఆ విషయం పెద్దలకు చెవుతాను. రత్నాన్ని వెదుకుంటూ వెళ్లాలి కానీ రత్నం మనని వెతుక్కుంటూ రాదు. మీకు నమ్మకమైతే....ఈ వ్రేలు అందుకోండి....


* * * * * *

నీ చిటికెన వేలు పట్టుకుని నేను సప్తపది నడిచినప్పుడు-మనకు వేసిన కొంగుముళ్లు-నీవు వేసిన మూడు ముళ్లూ -తొలిసారి నీ చేతి వేళ్ల కొనలు నా మెడని సోకిన ఆక్షణం-మన తొలిరేయి...అంతా క్షణాలపై గడిచిపోయిందనిపిస్తోంది. మేకవన్నెపులి....గోముఖ వ్యాఘ్రం...నీలా వుంటుందని నాకప్పుడు తెలియదు. ఎక్కడో చదివాను "తండ్రి చేతకు నగవక-ధాత రాతకు నగవక" అంటూ...సాధారణంగా మన తెలుగుదేశంలోని స్త్రీలు తనని తండ్రి ఇలాటివాడికి కట్టబెట్టాడని-ఇలాటి ఇంట్లో తోసేశాడనీ-బ్రహ్మ నుదుట ఆలా రాశాడని చింతిస్తూ వుంటారు... అది నిజం అవునా కాదా అని నేను ఇప్పుడు అనడంలేదు అడగడంలేదు. నా పెళ్లి విషయంలో నా తల్లిదండ్రుల ప్రమేయం లేదు. బ్రహ్మ రాత విషయం తెలియదు. నేనే నిన్ను పెళ్లిచేసుకున్నాను. మా వాళ్లిచ్చి చేశారు అనడం లేదు. మానసికంగా ఒకటైన మనం పెద్దల ఆశీస్సులతో భార్యాభర్తలమైనాం!

అదీ తప్పేనేమో! భరించేవాడు కదా భర్త! ఆర్థికంగా నీవు నన్ను భరించడంలేదు. పారమార్థికంగా భరిస్తున్నానంటావేమో! నా మంచి మర్యాద గౌరవాలు నీ వల్ల వస్తున్నాయంటావేమో! ఉహూ! స్త్రీవల్లే పురుషుడికి గౌరవం, మన్నన, మర్యాద వస్తాయి. అంత గొప్పగా నటించిన నీలో మార్పు వచ్చేసింది. కాలచక్రం గిర్రున మూడేళ్లూ తిరిగింది. నాకో బాబు పుట్టాడు. జనాభా సమస్య దృష్ట్యా నాకు పిల్లలు చాలు అన్నాను. నేడేమన్నావు. నీకు ఇంకో సంతానం కనే ఇంట్రస్టు లేదన్నావ్! దుర్మార్గుడా! ఎలా అనగలిగావు ఆ మాటను.

పెళ్లైన ఆ రాత్రి....

రంభా, ఊర్వశి, మేనక తిలోత్తమలతో నిన్ను పోల్చను. ప్రబంధాలలో వాళ్లూ అందగత్తెలే కావచ్చు. కానీ వాళ్లు వేశ్యలు..నీవు నీకే సాటి...నా స్వప్న సుందరివి. అంతే అన్నావు. ఆపై రెండేళ్లకు బాబు పుట్టినప్పుడు బాలెంతరాలిగా ఎంత సుందరంగా



వున్నావు శ్రావణమాసంలో వదిని చూశాము. పొంగు తీరిన శరత్కాల వదినీ చూశాము. నీవు శృంగారవ దివి అన్నావు. కవయిత్రినైన నేనుపొంగిపోయాను. నిన్ను ???? ముంచెత్తాను. ఆ తర్వాత నేను జబ్బుపడ్డాను. నీ అందం పోయింది. ఆరోగ్యం పోయింది. ఆకర్షణా పోయింది. అప్పడన్నావ్ ఆ మాట...ఇంట్రస్ట్ పోయిందని...

నేను మెటర్నటీ లీవ్‌లో-మెడికల్ లీవ్‌లో వున్న ప్పుడు నీ బుద్ధి పెడతలపట్టింది. మీ బ్యాంక్‌లో కొత్తగా చేరిన అనూష వెంట పరిగెత్తింది. అక్కడా అందం ఆరాధాన ఆత్మీయత అనురాగం అను బంధం అనే పంచపదాలు వాడావు. ఆ అమ్మాయి నాలానే మోసపోయింది. నీ మాటలు తేనెపూసిన కత్తి అనుకోలేదు. విషం నిండిన అమృత గుళికలు అనుకోలేదు. తీరా నేను బ్యాంక్‌కి వచ్చి నిన్ను కలసినప్పుడు ఆమెకు నీ యదార్ధ స్వరూపం తెలి సింది. అప్పడే నీలోని మృగాన్ని చూశాను. రూపం ఉద్యోగం అంతస్తు కప్పకున్న మానవ మృగాన్ని చూశాను. అప్పడేం జరిగింది

* * * * * *

'హరీష్ ఇది దారుణం?'

'ఏమిటి?'

'ఆ అమ్మాయి వెంట నీవు తిరగడం!'

'నేను తిరగడంలేదు. మేం తిరుగుతున్నాం!'

'పెళ్లికాని అమ్మాయితో-పెళ్లయిన వాడివి నీవు తిరగడం....'

మాకు లేని అభ్యంతరం నీకెందుకు?'

'నా చోటులో మరో స్త్రీ రావడం నేను సహిం చను'

'ఏం చేస్తావ్. నోర్మూసుకుని పడివుంటే భార్యగా స్థానం వుంటుంది. ఎడ్జస్టయిపో. ఆమె సవతిగా వస్తుంది. లేదా నిన్ను రీప్లేస్ చేస్తుంది!'

'దుర్మార్గుడా!'

'నాకు రెండు మార్గాలేం ఖర్మ! ఎన్నయినా వుంటాయి. కానీ నీ కొకటే మార్గం...కుక్కిన పేనులా ఓర్చుకుని వుండడం...లేదా....'

'లేదా...'

'భార్య స్థానాన్ని విడిచి వెళ్లిపోవడం'



## మొగల్ కు ఫాదర్

అమితాబ్ కొడుకు అభిషేక్ బచ్చన్ సినీ రంగ ప్రవేశం చేస్తున్న ఆఖిరి మొగల్ చిత్రంలో అతని తండ్రిగా ఎవరు నటిస్తారా అన్న ఉత్కంఠకు తెరపడింది. అమితాబ్ మాత్రం కాదు. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత ది గ్రేట్ దిలీప్‌కుమార్ ఈ సినిమాలో అభిషేక్‌కు తండ్రి గా నటిస్తున్నాడు.

'నేను వెళ్లకపోతే....'

'పంపేస్తాను'

'ఎలా?'

'విడాకులు'

'నేను ఒప్పకోకపోతే....'

'ఇష్టించుకునేలా చేస్తాను...పగపట్టిన మగవా డంటే మనిషి రక్తం రుచిమరిగిన బెబ్బులి....అది గుర్తుంచుకో...'

నిర్ఘాంతపోయింది దేవి.

'రాజీగా వుంటావో విడిపోతావో నీ ఇష్టం. రచ్చకెక్కితే నేనూ రచ్చకీడుస్తాను. నువ్వు కేరక్టర్ లేనిదానివని ఆరోపిస్తాను...,'

'పో....ఇంట్లో ఇల్లాలిగా వుండిపోతావో...విడి పోయి మాజీ భార్య అవుతావో.... తేల్చుకో....'

విసవిసా వెళ్లిపోయాడు హరీష్. నిర్ఘాంతపోయి నిలబడిపోయింది సరితాదేవి!

* * * * * *

ఆలా నీవు వెళ్లిపోయాక నేను ఎంతోసేపు ఆలోచించాను నీ మనస్తత్వం అర్ధమైంది. నీ తత్త్వం తెలిసిపోయింది. ఇంకెందుకు భ్రమలో జీవించడం? అందుకే నీకు విడాకులు ఇవ్వదల్చు కున్నాను. లాయర్‌గారితో మాట్లాడి అన్నీ లీగల్‌గా సంతకాలు చేసి పంపుతున్నాను. రోగి కోరింది వైద్యుడు చెప్పేదీ ఒకటైతే ఇంకేం కావాలి భార్యాభ ర్తల్లో ఏ ఒక్కరు కోరినా విడాకులు మంజూరుచేసే ఈ రోజుల్లో మనం ఇద్దరం కోరితే అవి మరింత సులువుగా వచ్చేస్తాయి కదా! సంతకం చేసేశాక మన ఇద్దరి మధ్య బంధం తెగిపోయింది. ఇక నీకు నీవే! నాకు నేనే! మనం ఒకరికొకరం ఏంకాం! మాజీ సైనికులు మాజీ ఉద్యోగులు అన్నట్టుగా మాజీ భార్యాభర్తలనే మాట ఏమీ బాగాలేదు.

ఇక్కడ నీకో విషయం గుర్తుచేస్తాను.

ప్రకృతి తన స్వరూపమైన స్త్రీకి ఒక వరం ప్రసాదించింది. అది పురుషుడివల్ల ఆమెకు నెలనాళ్లుగా సంక్రమించిన దోషంపోయే నెలసరి ఋతుదర్శనం....అందుకే మహనీయులు, మహ ర్షులు అయిన వారు తమధర్మ పత్నులను ఎవ డయినా దుర్మార్గుడు చెరపడితే ఆమెను ఋతు దర్శనం అయ్యేదాకా దూరంగా వుంచి మైలపడి నాలుగోనాడు స్నానం చేయగానే పరిశుద్ధంగా స్వీక రించేవారట! ఎంతటి ఔన్నత్యం! దుష్టుల జీవశక్తి మోయకుండా విసర్జించగానే స్త్రీ దోషముక్తురా లవుతుంది! తన తప్ప ప్రమేయం లేని ఆ స్త్రీని అంతగా గౌరవించేవారు....

ఋతుదోష సమయంలో ఆడవారు మైలకోసం ఒక గుడ్డ వాడతారు శానిటరీ నాప్కిన్ అని ఈ నాటి పరిభాష. నా దృష్టిలో నీలాటి మగవారు ఆ మైలగుడ్డ లాటివాళ్లు! అంతే! మీరు మీ అవసరం కోసం మమ్మల్ని వినియో గించుకుని మోజు తీరగానే వదిలేస్తారు. మేం ఆ నాప్కిన్ అవసరం తీరగానే కుప్పతొట్టిలో విసి రేస్తాం. మీలాంటి మగవాళ్లకూ ఆ మైలగుడ్డకూ తేడా ఏమీలేదు...ప్రాముఖ్యమూ లేదు. కర్చీవులు గుర్తుగా భద్రంగా ప్రేమగా దాచుకుంటాం...ప్ర జంటేషన్‌గా ఆనందిస్తాం...కానీ శానిటరీ నాప్కిన్‌ని గుర్తించం....దాచుకోం.... ప్రేమించం. అవసరం తీరిపోగానే పారేస్తాం. అంతే.

ఇకనయినా నీ విలువేమిటో తెలిసిందా?

ఇంతటితో మనమధ్య బంధం కుప్పతొట్టి చేరు కున్నట్టే....

—సరితాదేవి

